# ఆకలి

— కర్లపాలెం హనుమంతరావు

బావి గట్టు మీద కూర్చుని చన్నీళ్ళ స్నానం చేస్తున్న కామయ్య పంతులికి వాకిట్లో రిక్షా ఆగిన చప్పుడు వినిపించేసరికి ఒణుకు మొదలైంది. అంత చలిలోనూ ఒళ్ళంతా చెమటలు పట్టాయి. పొద్దుట్నించీ దొడ్లో బాదం చెట్టు మీద కాకి వూరికే అరుస్తోంది ఇందుకేనన్న మాట! రిక్షాను పంపించి పెట్టే బేడాతో సహా లోపలికొచ్చాడు సుబ్బరామయ్య. వెనుకనే ఆయన భార్య. కామయ్య పంతులు మడి కట్టుకుని మధ్యగదిలోకొచ్చాడు బితుకుబితుకు మంటూ. మర్యాదలూ, పలకరింపులూ అయిపోయ్యాయి.

కూతురు విశాఖపట్నంలో వుంది. అక్కడికి వెడుతూ దారిలోనే గదా అని చెప్పి చెల్లెల్ని చూడ్డానికి దిగాడు సుబ్బారామయ్య.

సాయంత్రం కోసం దాచుకున్న ప్రొద్దుటి పాలో పొరుగింటి నుంచి ఎరువు తెచ్చిన కాఫీ పొడి ఫిల్టర్ వేసి తెచ్చింది సీతమ్మ.

అప్పటికి గండం గడిచింది.

మరి మధ్యాహ్న భోజనాల సంగతో!

మూడు రోజుల్నుంచి ఇంట్లో ఒక్క పొద్దే వడుస్తోంది. మూఢ మాసం అవ్వటం చేత ముహూర్తాలు లేవు. బేరాలూ లేవు.

ఇప్పుడు ఇంటి మీదికి అతిథి దేవుళ్ళొచ్చి పడ్డారు.

"అట్లా బైటికి పోయి ప్రయత్నం చేయండీ! మీరేదైనా తెస్తేనే పొయ్యిలో పిల్లి లేచేది!" అని హెచ్చరించింది సీతమ్మ.

విబూధి రేఖలు దిద్దుకుని, పాత పంచె భుజం మీద వేసుకుని, పంచాంగం చంకనేసుకుని రోడ్డు మీదికొచ్చాడు కామయ్య పంతులు.

సెంటర్లో శెట్టి గారి కొట్టు ముందు అరుగు మీద చేరతారు పురోహితులు. శుభ కార్యాలు ఏవైనా జరిపించుకోవాలంటే ఇక్కడే వారు తేలిగ్గా దొరికేది. పుణ్య వచనాల నుంచీ పెళ్ళి తంతు దాకా, తద్దినాల దగ్గర నుంచీ చావు కర్మల దాకా పురోహితులు దొరికేది ఇక్కడే.

"ఇంట్లో బంధువులున్నారు, ఆలస్యమైపోయింది" అంటూ రొప్పుకుంటూ వచ్చి కూర్చున్న కామయ్యని రామశర్మ ఓదార్చాడు.

"మునిగిపోయిందేమీ లేదులే పంతులూ..పెద్దగా బేరాలేం రాలేదులే" అన్నాడు.

"కామయ్యకి ముహూర్తాలతో ఏం పని?" అన్నాడు జింక శాస్త్రి వెటకారంగా.

జింక శాస్త్రి తీరే అంత. పుండును పుల్లతో కెలకటం అతనికలవాటు. కామయ్య భుక్తి కోసం శవాలను మోయడానికైనా సిద్ధపడతాడని అతను ఎద్దేవా చేస్తుంటాడు. అక్కడికి చేరిన వాళ్ళలో జింక శాస్త్రే కాస్త కలిగిన వాడు. కొడుకు హైదరాబాదులో గవర్నమెంటు కొలువు చేస్తున్నాడు అప్పుడప్పుడూ పదో పరకో తండ్రికి పంపిస్తుంటాడు. అట్లా పోగయిన సొమ్మునే వడ్డీలకు తిప్పుతాడు జింక శాస్త్రి. రోజుకి పది రూపాయిల వడ్డీ. అదీ అందరికీ అందదు. కామయ్య లాంటి వాళ్ళకి అస్సలు దొరకదు.

"ఏం పెట్టి తీరుస్తాడు?.. కాళ్ళా! చేతులా! అంటాడు వ్యంగ్యంగా.

"అదీ నిజమే. కామయ్య కొడుకు పుష్కరాలకి వెళ్ళి కృష్ణలో కొట్టుకుపోయాడు. కూతురు ఊళ్ళో స్కూలు మాస్టారితో ఎగిరే పావురమై ఎటో వెళ్ళిపోయింది. అవమానం భరించలేక కామయ్య భార్య బావిలో దూకి ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించింది. ఆవిడ చావలేదు కాని అయిదొందలు అప్పయింది పోలీసు కేసు నుంచి బయట పడడానికి. అప్పుడు జింక శాస్త్రి దగ్గర తీసుకున్నాడు అప్పు, అసలు సంగతలా వుంచి వడ్డీ తీర్చడానికే వడ్డీకాసుల వాడు కన్పిస్తున్నాడు. తన అప్పు తీర్చటం లేదనే జింక శాస్త్రి కోపం.


పొద్దు బారెడు పెరిగింది. అప్పటికే చాలా మంది పురోహితులు సర్దుకున్నారు. మిగిలిన వాళ్ళు వెళ్ళిపోయారు 'ఇంక ఏ పూటకు బేరాలు రావులే' అనుకుంటూ.

"ఊళ్ళో అంతా గందరగోళంగా వుంది. కల్లు గీసే వాళ్ళు బంద్ చేయిస్తున్నారు వాళ్ళ హక్కుల సాధనకోసం ధర్నా వుందట ఈ రోజు. ఊరేగింపు వస్తుంది" అని లేచాడు రామశర్మ.

'కల్లు గీసే వాళ్ళలోనన్నా పుట్టి వుంటే బాగుండేది' అనుకున్నాడు కామయ్య మనసులో. రామశర్మ వెళ్ళిపోయాడు.

శెట్టి కొడుకు రొప్పుకుంటూ వచ్చిపడ్డాడు. కామయ్యను చూసి "నువ్వింకా ఇక్కడే వున్నావా పంతులూ..వూరికే కూర్చుంటే బేరాలొస్తాయటయ్యా.. అట్లా పోయి నాలుగు బజార్లలో ఆడుక్కోరాదూ..కొట్టుకడ్డంగా కూర్చోకపోతే!" అంటూ కసురుకున్నాడు.

శెట్టి కొడుకు ఎప్పుడూ అంతే. కట్టె విరిచినట్టు మాట్లాడతాడు. శెట్టి గారు పాత కాలం మనిషి



చూసీ చూడనట్టు పోతుంటాడు. కొట్టు కట్టేసి పోయారు శెట్టీ, ఆయన కొడుకు.

*** *** ***

అప్పటికే బజార్లో కొట్లన్నీ మూసేశారు. దూరంగా వూరేగింపు వస్తోంది దుమ్ము రేపుకుంటూ. దగ్గర వుతున్న కొద్దీ గోల పెరుగుతోంది. అరుపులూ, కేకలూ, ఈలలూ, పాటలూ, డప్పుల చప్పుళ్ళు, చప్పుళ్ళకు అనుగుణంగా డ్యాన్సులు..అదేదో పెద్ద తిరణాలలాగా సాగుతోంది వూరేగింపు. కొంత మంది చేతుల్లో బేనర్లు, ప్లే కార్డులూ వున్నాయి. రాజయ్య గౌడ్ టాప్ లేని జీపులో నిలబడి మైకులో మహా ఉద్రేకంగా మాట్లాడుతున్నాడు." కల్లు గీయడం మా జన్మ హక్కు. కల్లు గీత మా కుల వృత్తి. మా వృత్తిని కాదనే హక్కు ఎవరికీ లేదు. మా ఓట్లతో గద్దెనెక్కిన నాయకులు మాకు వెన్నుపోటు పొడుస్తా వుంటే చూస్తూ వూరుకునేది లేదు.. ఖబడ్దార్.." అంటూ ప్రసంగం ముగించేసరికి తప్పట్లు మార్మోగాయి. 'రాజయ్య గౌడ్ జిందాబాద్' అని అరిచారెవరో. కామయ్య పంతులు కూడా చప్పట్లు కొట్టాడు. హక్కుల్ని గురించి అంత చక్కగా మాటట్లాడిన రాజయ్యను చూసి అబ్బురమన్పించింది. రాజయ్యా..తనూ చిన్నప్పటటి నుంచి ఒకే బళ్ళో చదువుకున్నారు. అప్పుడు ఈయన వట్టి రాజయ్య. మళ్ళీ మాట్లాడితే రాజిగాడు. తరువాత పక్కన 'గౌడు' వచ్చి చేరింది. పదవీ పక్కన వచ్చి చేరింది. మొదట్లో అతనూ తనకు లాగానే కటిక దరిద్రుడు. అక్షరం ముక్క అబ్బలేదు. "ఎందుకూ పనికికి రాకుండా పోతావురా వెధవా! తాటికల్లు గీసుకుంటూ బతకాలి. కామయ్యను చూసి నేర్చుకో" అని తిట్టేవాడు మాస్టారు గారు. తనకు చిన్నప్పుడు క్లాసులో ఫస్టు మార్కులొచ్చేవి ఎప్పుడూ. రాజయ్యకి ఎప్పుడూ అత్తెసరి మార్కులే వచ్చేవి. ఎందుకూ పనికి రాడని తిట్టించుకున్న రాజయ్యే ఇప్పుడు పెద్ద లీడరైపోయాడు. కోటాల క్రింద కాలేజీలో సీటు వచ్చింది. స్కాలర్ షిప్ వచ్చింది. పెద్ద కట్నంతో పెళ్ళి చేసుకున్నాడు. మామ గారికి రాజకీయాల్లో మంచి పట్టు వుంది. అంచలంచెలుగా ఎదిగిపోయాడు రాజయ్య. కాదు రాజయ్య గౌడ్. అతనింటి ముందు కాపలా కాసే గూర్ఖా కన్నా కనా కష్టంగా తయారైంది తన బతుకు.

ఎందుకిట్లా అయ్యింది?

సమాధానం స్పష్టంగా తెలుస్తూనే వుంది.

తన బతుకిలా కుక్కలు చింపిన విస్తరిలా అవ్వటానికి కారణం తను నమ్ముకున్న వృత్తే. తమ వర్గంలోని కట్టుబాటే. తమ వృత్తి మీద తమకు లేనిది గౌరవమే. అదే వుంటే భుక్తి పెట్టే వృత్తి కోసం, వృత్తి హక్కుల కోసం రాజయ్య గౌడ్‌లా నిలబడలేడా తను? అప్పుడు తను ఇట్లా రోడ్డు పక్క అడుక్కునే వాడిలాగా నిలబడక్కర్లేదు. గౌరవంగా వృత్తి చేసుకోవచ్చు. కడుపు నిండా తినొచ్చు. ఊరేగింపు కనుమరుగయ్యేదాకా తదేకంగా చూస్తుండిపోయాడు కామయ్య. రోడ్డంతా ఖాళీ అయిపోయింది కామయ్య కడుపులాగానే.

పరగడుపున తాగిన కాఫీ నీళ్ళు. మళ్ళీ పచ్చి నీళ్ళు ముట్టుకోలేదు. అసలే షుగరు కంప్లెయింటు వుంది. కళ్ళు తిరుగుతున్నట్టన్పించి పక్కనే వున్న హోటల్ నీడలో నిలబడ్డాడు. తెలిసిన వాళ్ళెవరైనా కనిపిస్తారేమోనని ఆశ. బంద్ జనమొచ్చి హోటల్‌ను మూసేయిస్తున్నారు. రోడ్డు వారనున్న బోరింగు పంపుతో నీళ్ళు కొట్టుకుని కాళ్ళూ, చేతులూ శుభ్రంగా కడుక్కుని, పొట్టనిండా నీళ్ళు పట్టించాడు. ఇప్పుడు కాస్త తెరిపిగా వుంది.

ఇంతలో ఏదో డప్పుల చప్పుడు. అటుగా ఏదో శవ యాత్ర గామోలు వెడుతోంది. కాళ్ళు అటువైపుగా కదిలినయ్. ఎవరో ముసలమ్మదిలా వుంది శవం. పాడె మీద కుర్చీలో కూర్చోబెట్టి కట్టేసి మోసుకెడుతున్నారు. ముందు వైపు డప్పుల చప్పుళ్ళు. ఆ వాద్య శబ్దానికనుగుణంగా కొందరు చిందులు వేస్తూ పోతున్నారు. యాత్ర ముందుకు సాగుతోంది. మధ్య మధ్యలో చిల్లర విసిరి వేస్తున్నారు ఇద్దరు నడుముకు చుట్టుకున్న కండువా సంచీ లోంచి తీస్తూ. అది చూసి ఎక్కడ లేని వూపొచ్చింది కామయ్యకి. వూపకం వచ్చిన వాడిలా శవం వెంట పడ్డాడు. పిల్లతో సహా కలియబడి చిల్లర ఏరుకుంటున్నాడు.





## రామ్ గోపాల్‌వర్మ కిటుకు

ఇటీవల 'సత్య' సినిమాకి సిల్వర్ జుబ్లీ ఫంక్షన్ చేశాడు రామ్‌గోపాల్ వర్మ. దానికి అటెండ్ అయిన హీరోయిన్లకి తన రాబోయే సినిమాల్లో అవకాశం ఇస్తానని చిన్న కిటుకు వాడే సరికి పార్టీ అంతా హీరోయిన్లతో హడావుడిగా జరిగింది. అయితే అందులో ముందుగా వచ్చిన కరిష్మా, రవీనా, రేఖలు మాత్రం రామూ మమ్మల్ని మోసం చేశాడని ఆలస్యంగా తెలుసుకున్నాం అంటున్నారు.

"అమ్మో అంత చిల్లరా! ఎట్లా సంపాదించారో! ఇట్లా శవాల వెనక విసిరేయటానికేనా ఈ చిల్లర! అవును, ఎందుకు పనికొస్తుంది ముష్టివాళ్ళు కూడా ఇష్టపడని చిల్లర!

ముష్టివాళ్ళ కన్నా ముష్టి వాడు తను. దొరికిన దానితో తృప్తి పడాలి. చిల్లర లెక్కబెట్టుకుంటూ నిలబడ్డ కామయ్యని పిలిచారెవరో.

నల్లటి మనిషి కామయ్య గుప్పిట వంక చూస్తూ– "ఎంత చిల్లర వుందేమిటి?" అన్నాడు.

కామయ్య గుప్పిట తెరిచి చూపించాడు.

"అబ్బో శానా కట్టబడ్డావే..ఇయి కరుసు బెట్టుకోడానికి కాదు పంతులూ! మళ్లీ వూరేగింపులోనే ఏయ్యాల.. ఈ మాత్తరం తెలీనోడివి నువ్వేం పంతులివయ్యా!" అంటూ ఆ చిల్లరంతా గుంజేసుకున్నాడు అతగాడు. కామయ్య ఎంత గింజుకున్నా లాభం లేకపోయింది. ఊరేగింపు వెళ్ళిపోయింది. శవం వెనకాల చిల్లర పడుతూనే వుంది. కాని కామయ్యకు మళ్ళీ అలాంటి పని చేయాలన్పించలేదు. పాడె వెళ్ళిపోయిన దిక్కుకేసే నిలబడి చూస్తూ వుండిపోయాడు బాధగా. అప్పటికే సూర్యుడు నడి నెత్తి మీదకు వచ్చాడు. రోడ్డు నిప్పుల కుంపటి మాదిరిగా కాలుతోంది. కడుపూ, నెత్తీ లాగానే కాళ్ళూ మాడుతున్నాయి.

ఇక ఆ బాధకు తాళలేక రోడ్డు వారనే వున్న చింత చెట్టు నీడలోకి పరుగెత్తుకెళ్ళాడు. కండువా నెత్తిమీద కప్పకుని చెట్టుకు చేరగిలబడ్డాడు. గండు చీమలు కుడుతున్నా స్పృహే లేదు. నీరసంతో కళ్ళు మూతలు పడుతున్నాయి.


ఇంటి దగ్గర తన పెళ్ళాం ఏం చేస్తోందో! ఎంతకూ రాని తన మొగుడి కోసం ఎదురు తెన్నులు చూస్తూ, ఎప్పుడో గాని రాని బంధువులకు ఏమీ చేసి పెట్టలేక ఎంత సతమతమయిపోతుంటుందో!

ఇంతలో పక్కనే వున్న బడి గంట మోగింది. భోజనాల గంట కొట్టారు లాగుంది. కొంతమంది పిల్లలు బిలబిలమంటూ చింత చెట్టు నీడకు పరుగెత్తుకొచ్చి చేతుల్లోని పుస్తకాల సంచుల్ని, టిఫిన్ బాక్సులను కింద పారేసి అటు పక్కనున్న వాగు వద్దకు వెళ్ళారు చేతులు కడుక్కుని రావడానికి. కొందరు కడుక్కొని వచ్చి ఆడుకుంటున్నారు. అసలే కడుపులో ఏమీ లేక నిస్త్రాణగా చెట్టుకి చేరగిలబడి వున్న కామయ్యకి ఈ గోల విని చిరాకేసింది.

ఇంతలో ఎవరో విసిరిన బంతి వచ్చి మొహానికి తగిలింది టప్పుమని. ప్రాణం కడుం కట్టింది. ఉక్రోషం వచ్చింది. కళ్ళల్లో నీళ్లు చివ్వున చిమ్మాయి. చింత బరికె తీసుకుని వాళ్ళ వెంటపడాలని యత్నించాడు కాని ఓపిక లేక వచ్చి మళ్ళీ కూలబడ్డాడు. పిల్లలందరూ మిట్ట మీదకు పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయారు. కామయ్య కడుపులో ఆమ్లాలు పేగులను తడుముతూ గురగురా శబ్దాలు తెప్పిస్తున్నాయి. రెండు మెతుకులన్నా కడుపులోకి పోకపోతే ప్రాణం ఇక్కడనే పోవటం ఖాయం అనుకున్నాడు కామయ్య. ఎదురుగా కన్పిస్తున్న పిల్లల టిఫిన్ బాక్సుల మీద కన్ను పడింది. 'పోనీ రెండు ముద్దలు అందులోంచి తీసుకుని తింటే పోలా! కాళ్ళు కడుక్కోవడానికి ఈ బాక్సులనిక్కడ పెట్టి వెళ్ళిన పిల్లలు ఇంకా రాలేదు. 'ఇదే ఛాన్సు,మళ్ళీ రాదు' అనుకుంటూ అందిన బాక్సునొకదాన్ని పుచ్చుకుని చెట్టుచాటుకు తప్పుకున్నాడు కామయ్య పంతులు. ఇంతలో పిల్లలు చెంగున దూకుతూ వస్తున్న శబ్దమైంది. అదే అదనుగా కామయ్య ఆ బాక్సు సంచిలో పెట్టుకుని మిట్ట మీదకు పరుగెత్తాడు. పొదల మాటున కూర్చున్నాడు. బాక్సు మూత తీసుకుని ఆబగా కలుపుకున్నాడు. ఒక ముద్ద నోట్లో పెట్టుకున్నాడు. కష్టంగా గొంతు దిగింది. రెండవ ముద్ద తింటుండగా కొరబోయింది. 'లాభం లేదు మంచి నీళ్ళు తాగాలి' అనుకున్నాడు. పొద బైటికొస్తే పిల్లల కంట బడడం ఖాయం. పిల్లిలా నక్కి కూర్చున్నాడు గొంతు బిగబట్టుకుని. కనబడని బాక్సు కోసం పిల్లలు గాలిస్తూ మిట్ట మీదకొచ్చారు గోలగోలగా. 'నువ్వు తీశావంటే నువ్వు తీశావని' అంటూ వాళ్ళల్లో వాళ్ళు వాదులాడుకుంటున్నారు. తోసుకుంటున్నారు. ఆ తోపులాటలో ఒకడు రాయి మీద కాలు వేసి సర్రున వాగులో పడ్డాడు. వాడి వెంటే రాళ్ళు దొర్లుకుంటూ వాగులో పడ్డాయి. వాగు లోతుగా వుంది. నిండా నీళ్ళున్నాయి. వాడు కాళ్ళూ చేతులూ తప తపా కొట్టుకుంటూ బిగ్గరగా ఆక్రందనలు చేస్తున్నాడు. ఒడ్డు మీద పిల్లలు నిశ్చేష్టులై నిలబడి పోయారు. కొందరు తేరుకుని రక్షించండి, ఏడో క్లాసు రాము వాగులో పడ్డాడు తీయండి! వచ్చి తీయండి అని కేకలు పెడుతున్నారు. ఒకరిద్దరు పిల్లలు పెద్ద వాళ్ళను పిల్చుకురావడానికి స్కూలు వైపు వెళ్ళారు. కామయ్య ఇదే అదనుగా పొద మంచి

## ఖాళీ అయిన చంద్రచూర్‌సింగ్

'శ్యామ్ ఘన శ్యామ్' చీదేశాక అసలు సినిమాలే రావడం మానేయడంతో తెగ బెంగ పడిపోతున్నాడు చంద్రచూర్‌సింగ్. త్వరలో విడుదల కానున్న 'దాగ్' కూడా సరిగా ఆడక పోతే ఇక మూట ముల్లే సర్దేసుకోవడమేనని అందరూ అంటూంటే తాను మాత్రం 'దాగ్' హిట్టు కొట్టి తీరుతుందని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నాడు.



బైట కొచ్చాడు. గబగబా రెండు గుక్కల నీళ్ళు గొంతులో పోసుకున్నాడు. ఇక ఆ అన్నం తినా లనిపించక అక్కడే వదిలేశాడు. చిన్నగా, దొంగలా నడుస్తూ వూరివైపు సాగిపోయాడు.

*** *** ***

తత్తర పడుతూ ఇంట్లో కొచ్చిన మొగుణ్ణి చూసి బిత్తరపోయింది సీతమ్మ.

"ఇవ్వడా రావటం? తొందరగా కాళ్ళూ, చేతులూ కడుక్కుని రండి. వడ్డిస్తాను. అంతా మీకోసమే చూస్తున్నాం" అంటూ తొందర పెట్టింది.

కామయ్య కాళ్ళూ, చేతులు కడుక్కొచ్చి విస్తరి ముందు కూర్చున్నాడు కాని మనసు మనసులో లేదు. తన మూలంగా వాగులో పడిన వాడికెలా వుందో? భగవాన్ వాడికే ఆపదా కలగకూడదు. తన వల్లే కదా అంత పని జరిగింది! ఇవాళ ఆకలి తన చేత ఎన్ని అప్రాచ్యపు పనులు చేయించింది? ఛీ! తనదీ ఒక బ్రతుకేనా? అని మనసులో తనను తాను నిందించుకున్నాడు. బావ సుందర రామయ్య ఏవిటో మాట్లాడుతున్నాడు కాని తన చెవికెక్కడం లేదు. విస్తరి లో బంగాళా దుంప కూరా, పప్పూ, పచ్చడీ, అప్పడం, వడియాలు కన్పించడంతో ఆశ్చర్యంగా భార్య వంక చూశాడు. తరువాత చెబుతానన్నట్టు కళ్ళ తోనే వారించింది భర్తని.

భోజనాలయిన తర్వాత బంధువులు మధ్య గదిలో భుక్తాయాసం తీర్చుకుంటున్నారు. అప్పుడు వరండాలో కూర్చున్న భర్త చెవిలో చిన్నగా చెప్పింది సీతమ్మ..

"అన్నయ్యా వాళ్ళు ఇల్లు కట్టుకున్నప్పుడు మనం వెళ్ళ లేదు కదా! పుట్టింటి చీరకని రెండొందలి చ్చాడు. రామశర్మ చేత సరుకులు తెప్పించాను అదీ సంగతి" అని చెప్పింది. కామయ్య ఇంకో సమయంలో అయితే ఊపిరి పీల్చేవాడు కానీ బడి దగ్గర పిల్లాడు వాగులో పడిన దృశ్యం అతడి మనోఫలకం మీది నుంచి చెరిగిపోవడం లేదు. అవే ఆలోచనలు అతడి మెదడు తొలుస్తున్నాయి.

"ఏవండోయ్! ఇది విన్నారా! స్కూల్లో పిల్లా డొకడు వాగులో పడ్డాడట. ఊరంతా గోలగా వుంది. వాగులో పడ్డ పిల్లవాడిని ఆస్పత్రికి తీసుకెళ్ళారట. బాగా నీళ్ళు తాగాడుట. రాళ్ళు కొట్టుకుని బాగా రక్తం పోయింది. ఇంకా ఏ విషయమైంది ఇప్పుడే చెప్పలేమన్నారట డాక్టర్లు" అని భార్య అన్న మాటలకు కామయ్య తేలు కుట్టిన దొంగలా వులిక్కి పడ్డాడు.

"అయ్యో! అలాగా!" అన్నాడు. ఆ పిల్లాడు బ్రతకాలని, తప్పు తనదని, తనని శిక్షించాలని భగవంతుణ్ణి మనసులో వేడుకున్నాడు.

ఇక వుండబట్టలేక ఆస్పత్రికి బయల్దేరాడు. అక్కడ బయట పిల్లల గుంపు వుంది. కొందరు ఊరి పెద్దలు కూడా చేరి వున్నారు. లోపలికి వెళ్ళి చూడగానే నిశ్చేష్టుడయ్యాడు. శెట్టి.. తను రోజూ వాళ్ళ కొట్టు ముందు కూర్చుంటాడు. ఆ శెట్టి వాళ్ళ మనవడేనట నీళ్ళల్లో పడింది. శెట్టిని కొందరు ఓదార్చుతున్నారు. కామయ్యని చూసిన శెట్టి బావురుమన్నాడు. కామయ్య శెట్టి చేతులు పట్టుకున్నాడు ఓదార్చుతున్నట్టు. "ఏం భయం లేదు లెండి. మీ అబ్బాయికి ఏమీ కాదు" అని ధైర్యం చెబుతున్నాడు. శెట్టికి ధైర్యం చెబుతున్నాడు కాని తన మనసులో భయంగానే వుంది. ఒకవిధ మైన అపరాధ భావం మనసుని పట్టి పీడిస్తోంది. శెట్టికి అటు పక్కగా కూర్చుని పెద్దగా విలపిస్తున్న శెట్టి కొడుకు కామయ్యని చూసి 'మిమ్మల్ని అన్ని మాటలన్నందుకే నాకు ఇలా జరిగింది పంతులు గారూ! నేను పాపం చేశాను, నా మాటలు నాకే కొట్టాయి' అంటూ రోదిస్తుంటే కామయ్య అపరాధ భావం మరింత పెరగసాగింది. ఇంతలో డాక్టర్ వచ్చి అంతా బయటికి వెళ్ళిపోవాలని, పిల్లాడికి ప్రాణ గండం తప్పిందనీ, పిల్లాడి తాలూకు మను ష్యులు వచ్చి చూసుకోవచ్చని చెప్పడంతో కామయ్య తృప్తిగా నిట్టూర్చి బయటికి నడిచాడు.



**మమతా కులకర్ణి బెంగ**

సెక్సీ సెక్సీ పోజులతో ఫోటోలు దిగి చిన్నా పెద్దా తేడా లేకుండా అందరికీ మతులు పోగొడ్తున్న మమతా కులకర్ణి సెట్లో దిగాలుగా కూర్చుంది. విషయం కదిపితే వాళ్ళమ్మకి లివర్‌లో రాళ్ళున్నాయని హాస్పిటల్‌లో జాయిన్ చేశారట. అందుకే ఈ బెంగ అంటోంది.


## సదరన్ ట్రావెల్స్ (ప్రై) లిమిటెడ్

ట్రావెల్ అండ్ టూర్ ఆపరేటర్స్

(భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖచే గుర్తింపు పొందిన సంస్థ)

దేశంలోని ప్రధాన నగరాలలో కార్యాలయాలను కలిగి జాతీయ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి టూర్స్ మరియు ట్రావెల్స్ రంగంలో ఖ్యాతిగాంచిన సదరన్ ట్రావెల్స్ వారి సూపర్ డీలక్స్ మరియు హైటెక్ కోచ్‌లలో యాత్రలు

**మా హైదరాబాద్ ఆఫీస్ నుండి**

1. హైదరాబాద్ నగర దర్శిని — ప్రతి రోజూ
2. హైదరాబాద్-షిర్డి-తపోభూమి-ఎల్లోరా గుహలు-గృష్నేశ్వర్ (జ్యోతిర్లింగం)-ఔరంగాబాద్-హైదరాబాద్ (మూడు రోజులు) — ప్రతి రోజూ

**మా విశాఖపట్నం ఆఫీసు నుండి**

1. విశాఖపట్నం దర్శిని — ప్రతి రోజూ
2. విశాఖపట్నం-అరకులోయలు-బొర్రా గుహలు-విశాఖపట్నం (మధ్యాహ్నం భోజనం మరియు టీతో) — ప్రతి రోజూ

నోట్: స్కూల్స్, కాలేజీలు మరియు కంపెనీ గ్రూప్‌లకు ప్రత్యేక ప్యాకేజి టూర్స్ కలవు.

మరిన్ని వివరాలకు మీ దగ్గరలోని ఆఫీసును సంప్రదించండి:

హైదరాబాద్: హోటల్ అయోధ్య కాంప్లెక్స్, లకడీకాపూల్, ఫోన్ 3307933, 3307658
వైజాగ్: ఎ-5, పవన్ పాలెస్, T.S.R కాంప్లెక్స్ ఎదురుగా, ద్వారకానగర్, ఫోన్: 545565, 541099
విజయవాడ: నెం. 10, స్వప్నలోక్ కాంప్లెక్స్, అప్సర థియేటర్ దగ్గర, గవర్నర్‌పేట, ఫోన్స్: 572227, 576624
న్యూఢిల్లీ: 5739508, చెన్నై: 564864, బెంగుళూరు: 2262633, ముంబాయి: 4326895